ప్రజాజ్యోతి
మంగళవారం 28 ఏప్రిల్ 2026 12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

- ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం స్వీకరించాలి
- తూకం, తేమ కొలతలు సక్రమంగా నిర్వహించి వెంటనే రశీదులు ఇవ్వాలి

2



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.. 225 అర్జీల రాక



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ – 27 (ప్రజాజ్యోతి)**

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి..ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి..పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 225 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.చేనేత జౌళి శాఖ, సీ సెక్షన్ సూపరింటెండెంట్,

2

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమేపరిష్కరించాలి

**కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో ప్రజల నుండి అందే వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

2

## వేసవి తీవ్రతలో

### ప్రజావాణి అర్జీదారులకు ఉచిత మజ్జిగ పంపిణీ

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ - 27 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ రాం రెడ్డి**తో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.

2

# పిల్లల దత్తతపై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27( ప్రజా-జ్యోతి )**

శిశువులు, చిన్నారుల దత్తత విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో "పిల్లల భద్రత, రక్షణ సే నో టు డ్రగ్" అనే అంశంపై నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా దత్తత అవగాహన హెల్ప్ డెస్క్ ను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం ప్రారంభించారు.

2

## స్వయం ఉపాధి పొందుతూ..

# ఆర్థికంగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -27 (ప్రజాజ్యోతి )**

జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అందజేసిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని.. ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

2

## ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్-27 ప్రజా జ్యోతి;** రైతుల నుండి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా జరగాలని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* అధికారులకు సూచించారు.సోమవారం సుల్తానాబాద్ మండలంలోని సుగ్లంపల్లి పిపిసి ను *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* ఈ రోజు సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* రైతులు తీసుకువచ్చే ధాన్యం తప్పనిసరిగా ఎఫ్ఏక్యూ (FAQ Fair Average Quality) ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో తూకం, తేమ శాతం కొలతలు సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు రశీదులు ఇవ్వాలని ఆదేశించారు.అదేవిధంగా, ధాన్యం మిల్లులకు పంపించే ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఓపీఎంఎస్ (OPMS)లో వివరాలు సకాలంలో నమోదు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని పిపిసి ఇంచార్జ్‌లకు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, పౌర సరఫరల శాఖ అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ, ఈడీఎం, నీటి పారుదల శాఖ, ఎంపీడీఓ ఇల్లంతకుంట, తహసీల్దార్ ఆఫీస్ గంభీరావుపేట, తహసీల్దార్ ఆఫీస్ వీర్నపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ సెక్షన్ సూపరింటెండెంట్, డీఆర్డీఓ, ఎంపీడీఓ చందుర్తి, ఎంపీడీఓ వేములవాడ రూరల్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, తహసీల్దార్ ఆఫీస్ బోయినపల్లి, ఎస్పీ కార్యాలయం,తహసీల్దార్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేటకు 2 చొప్పున, తహసీల్దార్ ఆఫీస్ చందుర్తి, రుద్రంగి, సిరిసిల్ల, ఎస్డీసీకి 3 చొప్పున, ఎంపీడీఓ తంగళ్లపల్లి, తహసీల్దార్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడకు 4, జిల్లా సంక్షేమ శాఖ, సెస్ ఎండీ, ఎంపీడీఓ గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటకు 5, తహసీల్దార్ ఆఫీస్ ఇల్లంతకుంటకు 6, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడ రూరల్, విద్యా శాఖ, ఉపాధి కల్పన శాఖకు 7 చొప్పున, ఎంపీడీఓ వేములవాడ కు 8, గృహ నిర్మాణ శాఖ, తహసీల్దార్ ఆఫీస్ కోనరావుపేటకు 9, ఆర్డీఓ వేములవాడ, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం 10, తహసీల్దార్ ఆఫీస్ తంగళ్లపల్లికి 12, ఆర్డీఓ సిరిసిల్లకు 19, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 35కు చొప్పున రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పొందుతూ.. ఆర్థికంగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్టైల్ పార్కులో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ అప్పుడు పరిశీలించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు? శిక్షణలో ఏ ఏ మెలుకువలు అందిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వారిలో నిరుపేదలకు కుట్టు మిషన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రామిడి లక్ష్మి, బత్తిని అశ్విని, పోతూరి లావణ్య, దొరగళ్ల ప్రేమలత, పోతూరి నిర్మల, మంద సుమలతకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కుట్టు మిషన్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించిన శిక్షణలో మెలకువలు వినియోగిస్తూ.. యూనిఫాంలు, ఇతర డ్రెస్సులు, ఆధునిక డిజైన్లతో డ్రెస్సులు కుట్టాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. పరిశీలనలో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రతలో ప్రజావాణి అర్జీదారులకు ఉచిత మజ్జిగ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ* వేసవి తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుండి తమ సమస్యల విన్నపం కోసం కలెక్టరేట్‌కు వచ్చే సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఉచిత మజ్జిగ పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అంతకంటే ముందు, కలెక్టరేట్ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన *"మిషన్ వాత్సల్య బాలల పరిరక్షణ సేవలు" స్టాల్‌ను* కలెక్టర్ ప్రారంభించారు.

బాలల హక్కుల రక్షణ, అనాథ పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్పాన్సర్‌షిప్ (ఆర్థిక సహాయం), పిల్లల దత్తత వంటి అంశాలపై అర్హులకు సరైన సమాచారం చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ జి.కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమేపరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని, అధికారులు వాటిపై సానుకూలంగా స్పందించి సమగ్ర విచారణ జరపాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. నేటి కార్యక్రమంలో మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**జనగణన - 2027 డెమో నిర్వహణ:**

ప్రజావాణి అనంతరం 'జనాభా లెక్కల స్వీయ గణన (Self Enumeration) 2027' పై అధికారులకు డెమో నిర్వహించారు. ఉన్నతాధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ ఈరోజు సాయంత్రం లోపు స్వీయ గణన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారం నిర్వహించాల్సిన బాలల పరిరక్షణ, డ్రగ్స్ రహిత సమాజం కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీఓలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహారావుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## పిల్లల దత్తతపై విస్తృత అవగాహన కల్పించాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల భద్రత సంక్షేమం కోసం చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అని తెలిపారు.ఈ సహాయ కేంద్రం ద్వారా శిశు గృహ, బాలసదనం నుండి దత్తత ఎలా తీసుకోవాలో ప్రజలకు వివరిస్తామని జిల్లా సంక్షేమ అధికారిఎం.సరస్వతితెలిపారు.రక్తసంబంధీకులనుండి దత్తత తీసుకున్నప్పటికీ అది చట్టబద్ధంగా ఉండాలని అన్నారు. ఏ విధమైన దత్తత ఎలా తీసుకోవాలో తెలియజేస్తూ పూర్తి సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 108 దత్తతలు విజయవంతంగా పూర్తయ్యాయని, వాటిలో 6 అంతర్జాతీయ దత్తతలు ఉన్నాయని అన్నారు. దత్తతకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ప్రజలు 1098 (చైల్డ్‌లైన్) లేదా 9490881098 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పర్వీన్, జిల్లా వైద్యాధికారి వెం





## బాలల భద్రత డ్రగ్స్ తెలంగాణ వారోత్సవాల అవగాహన కార్యక్రమం...

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో కిషోర్ బాలికలకు ఐపిడిఎస్ సూపర్వైజర్ కిషోర్ బాలల బాధ్యత తెలంగాణ ఏర్పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యం ,విద్యా వారి భవిష్యత్ ఏ విధంగా మొదలుకోవాలని సలహాలను వివరించారు .యువత గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులు డ్రగ్స్ ,సిగిరెట్టు తాకుండా వారిపై ప్రత్యేక దృష్టి సాధించాలని బాలబాలికలో చెడా అలవాట్లకు బానిసరిగాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని డ్రగ్స్ రైతు సమాజాన్ని గొల్లపల్లిలో మార్పు రావాలని ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాహుల్ రెడ్డి ,తాసిల్దార్ సుజాత, కొండా రమేష్ గౌడ్ ఉమెన్స్ తెలంగాణ స్టేట్ డిప్యూటీ చైర్పర్సన్ మహమ్మద్ లాలా, జిపిఓ సుజాత, రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, అంగన్వాడి టీచర్ మంజుల, శ్రీమతి, ఆశ వర్కర్లు శోభా పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వీణవంక, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ రిజిస్టర్ మేనేజర్ అరుణ జ్యోతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. గతంలో ఉన్న విధానానికి భిన్నంగా, ప్రస్తుతం జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌తో కూడిన వాహనాల ద్వారా ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.రైతులు అధికారులకు సహకరించి తమ వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి లాభపడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల శంకర్, ఉపసర్పంచ్ నాగిని అనిల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. రషీద్ పాషా, సతీష్ గౌడ్, మాజీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, సి.ఓ. ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వేములవాడ,ఏప్రిల్,27:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి జైతెలంగాణ జై కేసీఆర్ అం టూ నినాదాలుచేశారు.బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసీఆర్ఉద్యమస్ఫూర్తినికొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం వా రు మాట్లాడుతూ కోట్లాడి సాధిం చుకున్న తెలంగాణ రాష్టాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిచేసుకున్నామనికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోసపడుతున్నారని , తెలంగాణ రాష్ట్రము కాంగ్రెస్ పా లనలో అభివృద్ధి వెనక్కి వెళ్లింద ని ఆరోపించారు. ప్రజలంతా కేసీ ఆర్ పాలన కోసం ఎదురుచూస్తు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో తెలం గాణ వచ్చుడో అనే నినాదంతో ఉద్యమం కొనసాగిందని గుర్తుచే శారు 26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చరి త్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూ నకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలి చింద న్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి రామతీర్థం మాధవి రామతీర్థం రాజు నిమ్మచెట్టి విజయ్ వెంగళ శ్రీకాంత్ అంజద్ పాషా ఏనుగు తిరుపతిరెడ్డి రాపెల్లి రాంబాబు దుర్మట్ల వెంక టరెడ్డి సత్య నారాయణ రెడ్డి వాసాల శ్రీనివాస్ తీగల హరీష్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



## సింధు పిల్లల హాస్పిటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఏప్రిల్,26:ప్రజాజ్యోతి.**ఈరోజు ఉదయం 9 గంటలకు సింధు చిల్రన్ హాస్పిటల్ రెండవ బైపాస్ రోడ్డు వేములవాడలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభిం చారు అంగరంగవైభవంగాప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ కౌన్సిలర్ రామతీర్థపు కృష్ణవేణి హరీష్ అన్ని వార్డుల కౌన్సిలర్లు మరియు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రతాప రామకృష్ణ పట్టణప్రముఖు లు అలాగే వివిధ గ్రామ సర్పంచు లు ప్రముఖ వైద్యులు.పాత్రికేయ మిత్రులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పోలీస్ సిబ్బంది అన్ని వర్గాల ప్రజలు మరియు సింధు హాస్పిటల్ యాజమాన్యం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు



## మధ్యాహ్న భోజన కార్మికులకు ₹13,500 గౌరవ వేతనం ఇవ్వాలి

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి;**కేరళ రాష్ట్రంలో అమలులో ఉన్నట్లుగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు ₹13,500గౌరవ వేతనం ఇవ్వాలని, లేనిపక్షంలో 2026 జూన్ 12న పాఠశాలలు ప్రారంభం నుంచే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పాఠశాలలు ప్రారంభానికి ముందే కార్మికులకు ₹13,500గౌరవ వేతనం అమలు చేయడంతో పాటు అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనానికి అవసరమైన అన్ని నిత్యవసర వస్తువులను అంగన్‌వాడీ తరహాలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె తప్పదని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం మాటలు మాత్రమే చెబుతోందని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహం ఇస్తున్నంతకాలం ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మారదని విమర్శించారు. ప్రాథమిక విద్యను పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అందించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సూచించారు.



## ఘనంగా26వ బిఆర్ఎస్ వార్షికోత్సవం

**గంభీరావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** [illegible] కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల [illegible] 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి పూలమాల అలంకరణ చేసి అమరవీరులకు నివాళులర్పించి కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా నడిపించడం జరిగిందో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అద్భుతమైన రాష్ట్రంగా అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కండ్లుగా భావించి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. రాజు, గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి యాదవ్, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్, రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల శ్రీమతి, ఎగదండి స్వామి, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, బట్టు శంకర్, గోగు లింగం యాదవ్, నాగారపు దేవేందర్, సింగారపు నాగరాజు గౌడ్, పాపగారి శ్రీనివాస్ గౌడ్, గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి, పిట్ల బాబు, ఇరవేణి సంజీవ్, కల్వకుంట్ల బరుకుటం తిరపతి, మీను, బీరువా కుతుబ్, చిట్టెంపల్లి రాజు, ఇరిగి సందీప్, చిట్టెంపెల్లి బిక్షపతి, బండరాజు, పిట్ల శ్రీధర్, కొత్తపెల్లి శ్రీనివాస్, కమ్మరి సత్తవ్వ, దోసల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

**చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం చొప్పదండి లోని తెలంగాణ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చుక్కారెడ్డి, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ సుమలతగంగారెడ్డి, సాంబయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, లోక రాజేశ్వర్ రెడ్డి, నరేష్, నరేష్ రావణ్, వడ్లకొండ శ్రీనివాస్, కొమ్మన వేణు అశోక్, రాజు, మంద నరసయ్య, శంకర్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**"తెలంగాణ త్యాగాల ఫలితమే బిఆర్ఎస్: పెద్దపల్లి,**

పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల పార్టీ జెండాను ఎగురవేశారు .ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, తెలంగాణ ప్రజలందరికీ 26వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, నాయకులు పెంచాల శ్రీదర్, పూదరి చంద్రశేఖర్, రామగిరి చంద్రమౌళి, బెక్కం ప్రశాంత్, కాశీపాక వాసు, ఫహీం, దాసరి శ్రీనివాస్, పల్లె మధు, ముఖీం, రఫియొద్దిన్, జుబేర్, స్వామి వివేక్ పటేల్, జక్కుల శ్రీకాంత్, ఆతిక్, నాగులమల్యాల శ్రవణ్, నుగిళ్ళ వీరేశం, మనోజ్, అజార్, ముభాషీర్, మునీర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.







## బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా

**ముస్తాబాద్, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి):**తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన గులాబీ జెండా సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అలుపెరగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన పార్టీగా బీఆర్ఎస్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.ఈ సందర్భంగా నాయకులు పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.



## గో సంరక్షణ చేపట్టాలి

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్ర ంలో సోమవారం రోజు గో సంరక్షణ చేపట్టాలని ఓ గో ఆరాధన ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దార్ సుజాత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గో ఆరాధనకు ప్రచార ఉద్యమము ప్రతినిధి ధ్యాప దేవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ సంస్కృతి రాజ్యా ంగం సారాంశంగా అహింస మార్గాలలో భారతీయ గో సంరక్షణ కొరకు జరిగే ఆరాధన కార్యక్రమాలను గౌరవించే ఆదరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. భారతదేశంతో పాటు మన మండల మన గ్రామంలో గో హత్యను రూపుమాపుట కొరకు అందరూ కృషి చేయాలని అందుకు అధికారులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు బాల్రెడ్డి, తడకల దేవరాజు, దుంపిన రమేష్ ,సాయి ,మహేందర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ సదస్సుల దరఖాస్తులు హుళక్కేనా?

**చొప్పదండి, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి):** గత సంవత్సరం జూలైలో రెవెన్యూ సదస్సు పేరుతో అట్టహాసంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోవడం లేదు. చొప్పదండి జడ్పీహెచ్ఎస్ లో నాటి సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు తొమ్మిది నెలలు కావస్తున్న ఇంతవరకు అతి గతి లేదు. సాదా బైనామాలు, విస్తీర్ణ సవరణలు, పేర్లు పొరపాటుగా రావడం, విస్తీర్ణం ఎక్కువ తక్కువ కావడం, విరాసత్ తదితర సమస్యలపై రైతులు దరఖాస్తులు సమర్పించారు. గంపెడాశతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న రైతుల ఆశ అడియాస గానే మిగిలింది. రైతులను కార్యాలయాల చుట్టూతిప్పించుకుంటున్నారని,సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చోటామోటా నాయకులు లేదా ప్రజా ప్రతినిధులు ఫోన్ చేస్తేనే పనులు అవుతున్నాయని, సామాన్యులను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు చెబితే జీ హుజూర్ అంటూ పనులు చేసి పెట్టే కొందరు అధికారులు పన్నులు కట్టే ప్రజలను మాత్రం లైట్ గా తీసుకుంటున్నారని విమర్శించారు. అందరూ వేతనాలుగా తీసుకునేది ప్రజలు కట్టే పన్నుల డబ్బులని, ఆ విషయం విస్మరించరాదని పలువురు అంటున్నారు.

## ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయాలి

**తిమ్మాపూర్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో ఇటీవలే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, కాంటలు పెట్టి వడ్లు కొనుగోలు చేయాలనీ రైతులు కోరుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైస్ మిల్ యజమానులతో మాట్లాడి వెంటనే వడ్లు కొనేలాగాచూడాలని,రైతులు నష్టపోకుండా వెంటనే చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా నాయకులు కేతిరెడ్డి అంజిరెడ్డి అలాగే రైతులు కోరుతున్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోదోస్త్ పోస్టర్ రిలీజ్

**గంభీరావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి);**ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో 202627 అడ్మిషన్ల గురించి పోస్టర్ ను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యాపకులు మరియు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. అంతేకాకుండా కళాశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడి మరియు ఉన్నత విద్య అవకాశాలు పొందిన వారివి కూడా పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ , 202627 దోస్త్ ప్రక్రియ ప్రారంభమైందని అన్ని వసతులున్న తమ కళాశాలకు మొదటి ప్రయారిటీని ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు.తమ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్స్ , టాస్క్ ద్వారా జాబ్ మేళాలు, డబ్ల్యూ ఈ సి ద్వారా కార్యక్రమాలు,అదునాథమైన ల్యాబ్స్, లైబ్రరీ, అజిమ్ ప్రేమ్జీ వంటి సంస్థల ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పలు కోర్సులు అంతేకాకుండా అత్యున్నత అర్హతలు ఉన్న అధ్యాపకులు ఉన్నారని తెలిపారు.ప్రతి సంవత్సరం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్ మేళాలు నిర్వహించి కనీసం 30 నుండి 50 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవుతున్నారని తెలిపారు. డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, డాక్టర్ జె శ్రవణ్ కుమార్, పాక ధర్మపురి, డాక్టర్ అడివిష్ణు, వి. వాణి, డాక్టర్ కె విబిక్షమయ్య ,శ్రీనివాస్,సుచరణ్, మహేష్ భార్గవి దీపిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## స్వీయ గణనకు ప్రజల స్పందన పెరగాలి

**ముస్తాబాద్, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి వారి నివాసంలో జనగణన మరియు కుల గణన (స్వీయ గణన) కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.య గణన విధానం ద్వారా ప్రతి కుటుంబం తమ గృహానికి సంబంధించిన వివరాలను సులభంగా, సురక్షితంగా మరియు పారదర్శకంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫారుక్ , ఆర్ఐ రఘు , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ మట్ట రమణ రెడ్డి , సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసిన

**గంభీరావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి నీ కలిసి వేణుగోపాల స్వామి రథోత్సవ ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాం కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు బిసిఅధికార ప్రతినిధి బీసీ పర్ష హనుమాన్లు , పార్టీ నాయకులు మద్దుల రాకేష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రియల్ టైం డేటా ఎంట్రీ చేపట్టాలి

**మంథని, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రియల్ టైం డేటా ఎంట్రి చేపట్టాలని మంథని సహకార సంఘం అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ ట్యాబ్ ఆపరేటర్లకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని కార్యాలయంలో సెంటర్ ఇంచార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లకు అవహగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సహకార సంఘం అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసే సమయం



లోనే అప్పటికప్పుడు ట్యాబ్ లో డేటా ఎంట్రి చేయాలని, ఖచ్చితంగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే జీపిఎస్ ఉన్న వాహనాల ద్వారా మాత్రమే రైస్ మిల్లులకు ధాన్యం రవాణా చేయాలని అన్నారు. ఆన్ లైన్ లో ట్రక్ సిట్ జనరేట్ చేసిన తర్వాత మాత్రమే ఆటోమేటిక్ గా రైస్ మిల్లు పేరు చూపిస్తుందని, ట్రక్ సిట్ లో ఏ మిల్లు పేరు చూపిస్తుందో ఆ మిల్లు కు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ ఇంచార్జీలు తప్పనిసరిగా రికార్డు ల్లో ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ట్రాన్స్పోర్ట్ చేసిన ధాన్యం వివరాలు విధిగా నమోదు చేయాలని అన్నారు. రైతులు సెంటర్ కు ధాన్యం తీసుకువచ్చే సమయంలోనే వారి నుంచి అదార్ కార్డు జీరాక్స్, పట్టా పాస్ పుస్తకం జీరాక్స్, బ్యాంకు పాసు పుస్తకం జీరాక్స్, ఓటిపి వచ్చే సెల్ నంబర్ ను సేకరించాలన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగగుండా తగు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, సెంటర్ ఇంచార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## పేదింటి అమ్మాయి పెళ్లికి 21116/- రూపాయలు అందజేత

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వేములవాడ,ఏప్రిల్,26:ప్రజాజ్యోతి.** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొమ్ము పద్మ కీశే. నర్సయ్య దంపతుల కుమార్తె కొమ్ము రుచిత వివాహం ఈనెల 29న జరగనుందని, సంవత్సరం క్రితం పెళ్లికూతురు తండ్రి నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి సాయం అందించండి అని వారి బంధువులు కోరడంతో ట్రస్టు మరియు ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా మనవతా దృక్పదంతో స్పందించి అందించిన విరాళాలు 21,116/రూపాయలు, ప్రతాప సుధాకర్ శర్మ ఇందిర దంపతులు అందించిన పెళ్లి పట్టుచీర పట్టు దోవతి మరియు నగుబోతు ట్రేడింగ్ వారు అందించిన 25కిలోల బియ్యం పీర్ మహమ్మద్ అందించిన 25 కిలోల బియ్యం మొత్తం 50 కిలోల బియ్యం పెళ్లి కూతురు రుచితకు, వీరి అమ్మ గారైన పద్మకు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. అనంతరం ట్రస్టు సభ్యులు బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ కరోనా కష్టకాలం నుండి 5 సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, ఒక పేదింటి ఆడపిల్ల వివాహం అంటే ఎన్నో ఇబ్బందులతో కూడుకున్నదని అలాంటిది బరువు భాధ్యతలు మోసే తండ్రే లేని ఆడపిల్ల వివాహం చేయాలి అంటే ఎంత కష్టమో మనం ఊహించ లేము. మధు మహేష్ రవీందర్ ఒడ్యాల వేణు చంద్రశేఖర్ ప్రశాంత్ ప్రతాప మధు కవిత రాజేందర్ రాహుల్ శ్రీధర్ రాజు శివకుమార్ చంద్రశేఖర్ శ్రీనివాస్ కిష్టంపేట కొమ్ము రమేష్ అంబేరి నర్సయ్య గసికంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షుడు కు ఆర్ఎంపి రూరల్అధ్యక్షుడు సన్మానం

**వేములవాడ,ఏప్రిల్,27:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని సింధు పిల్లలు హాస్పిటల్ యందు వేములవాడ రూరల్ ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి పెల్లి బాలయ్య ఎస్ ఆర్ ఆర్ మెడికల్ ఏజెన్సీ యాజమాని ఆముదాల కిషన్ సోమవారం రోజునవేములవాడనియోజకవర్గం టీ డబ్ల్యూ జెఎఫ్ అధ్యక్షులు బొప్ప బిక్షపతి సన్మానం చేశారు ఆర్ఎంపీ అధ్యక్షుడు మరిపెల్లి బాలయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు గా పాత్రికేయ వృత్తిలో ఉంటూ అందరినీ కలు పుకుపోయే మనస్తత్వం అందరి ని పలకరించే అందరు నా వారు అనే భావన గల బుచ్చన్న ను సన్మానం చేయడం సంతోషం గా ఉందన్నారు ఎస్సార్ మెడికల్ ఏజెన్సీ యజమాని



ఆముదాల కిషన్ మాట్లాడుతూ 1990 నుండి ఇప్పటివరకు ఆర్ఎంపీ డాక్టర్ గా మంచి పేరున్న వ్యక్తి నమ్మినవారికి ఆపద సమయం లో ఆదుకునే వ్యక్తి మంచితనా నికి మారుపేరు ముక్కుసూటి మనిసి తోటి మనిసిని విలువ ఇచ్చే మంచి మనసు ఉన్నమనిషి బుచ్చన్న అని అన్నారు

## శ్రీచైతన్య కాలేజీలో సినీ ఫక్కీలో చోరీ

**పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్ అరెస్ట్**

**రూ.5 లక్షల నగదు,బంగారం గొలుసు స్వాధీనం**



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 27,ప్రజాజ్యోతి:** కష్టం చేయకుండా కాసులు కొట్టేయాలన్న దురాశ జల్సాలకు అలవాటు చివరకు మళ్లీ జైలు బాట పట్టించింది,కరీంనగర్ మంకమ్మతోటలో ఉన్న శ్రీ చైతన్య కాలేజీలో జరిగిన భారీ దొంగతనాన్ని టూ టౌన్ పోలీసులు ఛేదించారు,పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.5 లక్షల నగదు,10 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు,పోలీసుల వివరాల ప్రకారం దుర్షెడ్ గ్రామానికి చెందిన బొద్దుల యుగేందర్ (32) గతంలో అనేక దొంగతనాల కేసుల్లో నిందితుడు,పీడీ యాక్ట్ కింద జైలు శిక్ష కూడా అనుభవించాడు,అయినా అతని తీరు మారలేదు,ఈ నెల 26న తెల్లవారుజామున శ్రీచైతన్య కాలేజీ ఆఫీసును లక్ష్యంగా ఎంచుకున్నాడు,కాలేజీ ఆఫీస్ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన యుగేందర్, బీరువాలో భద్రపరిచిన రూ.5 లక్షల నగదు,బంగారు గొలుసును అపహరించాడు,అనంతరం ఆ సొత్తును తన ఇంటి వెనుక ఉన్న కట్టెల కుప్పలో దాచిపెట్టాడు,విశ్వసనీయ సమాచారం అందుకున్న టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. సృజన్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం దుర్షెడ్లోని నిందితుడి నివాసంపై ఆదివారం దాడి చేసి అదుపులోకి తీసుకుంది,నిందితుడు చూపిన ప్రదేశంలో పంచుల సమక్షంలో నగదు,బంగారు చైన్ను స్వాధీనం చేసుకుంది.సకాలంలో కేసును ఛేదించి పూర్తి సొత్తును రికవరీ చేసిన టూ టౌన్ పోలీసు బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

## మహిళల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి:** రామగుండం సీపీ ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ సభ్యులు రాఘవాపూర్ గ్రామంలో 100 రోజుల పనిలో పాల్గొనే కార్మికులకు "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, చైల్డ్ సేఫ్టీపై పలు కీలక సూచనలు చేశారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతిరోజూ బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, కాలేజీల వద్ద షీ టీమ్ పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా 6303923700 నంబర్కు కాల్ చేసి సమస్యను తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అలాగే ఆన్లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా సైబర్ నేరాలకు గురైతే 1930 హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు.

# వంతెనకు చేరే రహదారులు దెబ్బతిన్నవి

**రాయికల్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** రాయికల్-మైతాపూర్ మరియు రాయికల్-రామాజీపేట్ గ్రామాల మధ్య నిర్మించిన కొత్త వంతెనకు ఇప్పటికే రెండేళ్లు పూర్తయినప్పటికీ, వంతెనకు ఇరువైపులా ఉన్న రహదారులు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకర స్థితికి చేరుకున్నాయి. రహదారుల పై పెద్ద పెద్ద రాళ్లు, గుంతలు ఏర్పడి ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. ప్రతిరోజూ ఈ మార్గాన్ని ఉపయోగించే గ్రామ ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయ పనుల కోసం రాకపోకలు సాగించే రైతులు ఈ రహదారి పరిస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



కొత్త వంతెన నిర్మాణం పూర్తవడంతో ప్రజలు సౌకర్యవంతమైన ప్రయాణం ఉంటుందని ఆశించినా, వంతెనకు అనుసంధానంగా ఉండాల్సిన రహదారులు నిర్లక్ష్యానికి గురవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అయిన ఎమ్మెల్యే, ఎంపీ, ఇరు గ్రామాల సర్పంచ్‌లు వెంటనే స్పందించి రహదారి పనులను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సౌకర్యం, భద్రత దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.“వంతెన నిర్మాణం జరిగి ప్రయోజనం లేకుండా పోతోంది. రోడ్లు బాగోలేక ప్రతి రోజు ప్రాణాలు చేతబట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. వర్షాకాలం రాకముందే అధికారులు స్పందించి రహదారిని సరిచేయాలి” అని స్థానిక వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,

**ఎండపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షులు సింహాచలం జగన్ పార్టీ జెండాను ఎగరవేశారు, తెలంగాణ ప్రజల్ని ఐకమత్యం చేసి, స్వరాష్ట్రం సాధించే దిశగా ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అంతేకాకుండా తెలంగాణ కోసం మరెందరో వ్యక్తులు ఆత్మార్పణ చేసుకొని అమరులయ్యారు వారి త్యాగాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, బిఆర్ఎస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు ,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

**గొల్లపెల్లి ఏప్రిల్ 27ప్రజాజ్యోతి**

వెంగాళాపూర్ గ్రామంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల అనుసరం బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్నివెంగాళాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎడమల మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిరు పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతు 25 సంవత్సరాల క్రితం టి ఆర్ ఎస్ పార్టిగా అవతరించి ఇప్పుడు బి ఆర్ ఎస్ పార్టిగా నేటితో 25 పూర్తి చేసుకొని 26 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న తెలంగాణా ప్రజలను ఏకం చేసి తెలంగాణా రాష్టాన్ని ఎన్నో పోరాటాలు చేసి ముందుండి నడిపించిన వ్యక్తి మన కెసిఆర్ అని అన్నారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనిగంటి గంగయ్య నాయకులు గుర్రం మహేష్ గౌడ్ మేడిపల్లి శంకరయ్య మేడిపెల్లి జలందర్ రెడ్డి ఇనిగంటి తిరుపతి పుట్ట తిరుపతి అబ్దుల్ సుకూర్ ఏడెల్లి రాజన్న కొండోజీ శ్రీనివాస్ రంగు గంగాధర్ గౌడ్ కోమటి సత్తయ్య బొంకంటి దశరత్ బొంకంటి లక్ష్మినర్సయ్య అబ్దుల్ కాజా మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## 15నెలలుగా జీతాలు లేవు

**కొడిమ్యాల,ఏప్రిల్ 27,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి గ్రామంలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు గత 15 నెలలుగా జీతాలు చెల్లించలేదని పేర్కొంటూ సోమవారం పారిశుద్ధ్య కార్మికులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.గత 13 సంవత్సరాలుగా గ్రామంలో సేవలు అందిస్తున్నప్పటికీ ప్రత్యేక అధికారి పాలన నుంచి ఇప్పటివరకు జీతాలు అందలేదని తెలిపారు. గ్రామ సెక్రటరీ, కారొబార్‌లను పలు మార్లు సంప్రదించినా ‘ట్రెజరీలో నగదు లేదు’ అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులను కలిసినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొంటూ, పెండింగ్ జీతభత్యాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు.పారిశుద్ధ్య కార్మికులు రొడ్డ రాయమల్లు, కనికరపు సత్తయ్యదేవయ్య, చిర్ర మల్లయ్య తదితరులున్నారు.

## విగ్రహ స్థాపనకు ప్రజావాణిలో వినతి*



**జగిత్యాల రూరల్,ఏప్రిల్ 27,(ప్రజాజ్యోతి):** మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారుగతంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకుని విగ్రహ స్థాపన చేపట్టాలని కోరారు.దాసరి సతీష్ కుమార్, మాదిగ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్, ధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన సీఐ



**మేడిపల్లి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 8 సీసీటీవీ కెమెరాలను కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె. లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీటీవీ కెమెరాలు అలసట లేకుండా, విశ్రాంతి తీసుకోని పోలీసుల్లా పనిచేస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడటానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన బెహరాన్ మిత్ర బృందాన్ని సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా "అరైవ్ అలైవ్" ప్రోగ్రాం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ఎస్సై శ్రీధర్ రెడ్డి, వల్లంపల్లి గ్రామ సర్పంచ్ భూమేష్, ఉప సర్పంచ్ రమ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, మన ఊరు ఫౌండేషన్ చైర్మన్ నవీన్ రెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, GPO, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇండ్ల గణన శిక్షణ ప్రారంభం



**కొడిమ్యాల, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** సెన్సస్-2027లో భాగంగా మండలం పూడూర్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో ఇండ్ల గణన (హౌస్ లిస్టింగ్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మూడు రోజుల శిక్షణలో భాగంగా తొలి రోజు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా సెన్సస్ ప్రాముఖ్యత, ఇండ్ల గణన విధానం, డిజిటల్ ఎన్యూమరేషన్, మొబైల్ యాప్ వినియోగం, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గృహాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, కుటుంబ సభ్యుల సమాచార సేకరణలో నాణ్యత పాటించాలని సూచించారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి గణన ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ట్రైనర్లు తెలిపారు. శిక్షణలో పొందిన మార్గదర్శకాలను అమలు చేసి ఇండ్ల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ నరేష్ కోరారు.

## నల్లగొండలో ట్రాక్టర్ దగ్ధం

**కొడిమ్యాల,ఏప్రిల్ 27,(ప్రజాజ్యోతి):** మండలం నల్లగొండ గ్రామంలో ట్రాక్టర్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారం ప్రకారం నమిలకొండ గ్రామానికి చెందిన ఇటుక బట్టీల నుంచి వేములవాడ వైపు ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ నల్లగొండకు చేరుకోగానే ఇంజిన్‌లో పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై వాహనాన్ని రోడ్డు పక్కన ఆపాడు.అయితే క్షణాల్లోనే మంటలు వేగంగా వ్యాపించి ట్రాక్టర్ మొత్తాన్ని ఆవరించాయి. దీంతో వాహనం పూర్తిగా కాలిపోయింది. అదృష్టవశాత్తూ డ్రైవర్ సురక్షితంగా బయటపడడంతో ప్రాణాపాయం తప్పింది.ఘటనను చూసిన గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు.



## రైతు మేలు కోసమే,కొనుగోలు కేంద్రాలు

**ఎండపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి** సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట, కొత్తపేట పడకల్ పాత గూడూర్ గోడిసెల పేట ముంజంపల్లి మారేడుపల్లి ఉండేడ గ్రామాలలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఇంచార్జ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నిర్వాహకులతో కలిసి సోమవారం ప్రారంభించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ తిరుపతి, పలు గ్రామాల సర్పంచులు ,అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**బీర్ పూర్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ హిందూ ఐక్య వేదిక నాయకులు సోమవారం బీర్‌పూర్ మండల తహసిల్దార్ సుజాత వినతి పత్రం అందజేశారు. 'గో ఆరాధన దినోత్సవం' పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిలుపులో భాగంగా మండల కేంద్రంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హిందువులు దైవంగా పూజించే గోమాతను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా గోసంతతిని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని, గోవును జాతీయ జంతువుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్, సీఎం మరియు కలెక్టర్లకు తమ విజ్ఞప్తిని చేరవేసేలా తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక నాయకులు జలంధర్, హరీష్, అంకయ్య, అశోక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో రైతు ఆత్మహత్యాయత్నం!

- **తన భూమిని సర్పంచ్ ఆక్రమించాడంటూ కలెక్టరేట్‌లో కలకలం...**



**జగిత్యాల ప్రతినిధి,ఏప్రిల్27(-ప్రజాజ్యోతి):**ఓ రైతు పురుగుల మందు డబ్బాతో ప్రజావాణికి రావడం సోమవారం కలెక్టరేట్‌లో తీవ్ర కలకలం రేపింది. మల్యాల మండలం నూకపెల్లి గ్రామానికి చెందిన మారంపెల్లి నారాయణ అనే రైతు తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ అధికారుల ముందే ఆత్మహత్యకు యత్నించాడు.తనకు చెందిన పట్టా భూమిని గ్రామానికి చెందిన సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ మరికొందరితో కలిసి అక్రమంగా ఆక్రమించుకున్నారని బాధితుడు ఆరోపించారు. తాను గ్రామంలో లేని సమయంలో తన భూమిలోని హద్దురాళ్లు, ఫెన్సింగ్‌ను బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగించారని.. ఆ భూమిలో హైమాస్ట్ లైట్లు కూడా ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పట్టా భూమిలో కొంత భాగం గ్రామ పంచాయతీకి చెందుతుందని చెబుతూ దౌర్జన్యంగా కబ్జా చేశారని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై ఇప్పటికే పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని నారాయణ తెలిపారు. పైగా, సర్పంచ్ అనుచరులు తనను భూమిలోకి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న క్రమంలోనే, వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాను బయటకు తీయడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, సిబ్బంది రైతు నుంచి ఆ డబ్బాను లాక్కున్నారు గోడు విన్న కలెక్టర్ స్పందిస్తూ.. విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది.

## ఉపాధ్యాయుల ఆర్థిక చేయూత



**ఇల్లంతకుంట ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జవారిపేట గ్రామానికి చెందిన దామెరా స్వామి స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఐదు రోజుల క్రితం ఆయనకు ఆకస్మాత్తుగా అధిక రక్తపోటు సమస్య తలెత్తి, రక్తం గడ్డకట్టడంతో కోమా స్థితిలోకి వెళ్లారు. వెంటనే కుటుంబ సభ్యులు సమీప ఆసుపత్రికి తరలించగా వైద్యులు అత్యవసర చికిత్స ప్రారంభించారు. ఇప్పటికే ఉన్నంత మొత్తాన్ని ఖర్చు చేసినప్పటికీ, మెరుగైన చికిత్స కోసం మరింత ఆర్థిక సహాయం అవసరమని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ టీచర్స్ మండల మాజీ అధ్యక్షులు నాగసముద్రాల బాలకృష్ణ, సహచర ఉపాధ్యాయులు మహేందర్, మనోజ్ , పూర్వ విద్యార్థులు, స్నేహితులు స్పందించి, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న స్వామిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. తోటి ఉపాధ్యాయుడి పరిస్థితి పట్ల చలించిన వారు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. దామేర స్వామికి ఆర్థిక సహాయం అందించేవారు 9177452963 కి పంపించాలని వారు కోరారు.

## నిలిచిన బ్రిడ్జిల పనులు పూర్తి చేయాలని ప్రజావాణిలో గ్రామస్థుల వినతి



**రాయికల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని మైతాపూర్-కోరుట్ల రహదారిపై మైతాపూర్ వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు, అలాగే రాయికల్ రామాజిపేట బతుకమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని గ్రామస్థులు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.మైతాపూర్ వాగు బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్లు 28 లక్షలు, రామాజిపేట బతుకమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణానికి రూ.2 కోట్లు 28 లక్షలు మంజూరు చేసింది. ఈ రెండు వంతెనల నిర్మాణ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. అయితే మూడు సంవత్సరాల క్రితమే పనులను నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.Fవంతెనల ఇరువైపులా కంకర రాళ్లు, మట్టి పేరుకుపోవడంతో రోడ్డు ప్రమాదాలకు దారితీసే పరిస్థితి నెలకొంది. టీవీఎస్‌లు, కార్లు, జీపులు, ఆటోలు, బస్సులు, బైక్‌లపై ప్రయాణించే వారు భయాందోళనకు గురవుతున్నారు.కాబట్టి వెంటనే బ్రిడ్జిల వద్ద పేరుకుపోయిన కంకర రాళ్లను తొలగించి, డాంబరు రోడ్డు వేసి పనులను పూర్తి చేయాలని జగిత్యాల ప్రజావాణి కార్యక్రమంలో మైతాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అనుమల్ల రమ, బుస గంగమల్లయ్య, తోగేటి నవీన్, భూపెల్లి పరమేశ్వర్‌తో పాటు గ్రామ నాయకులు అనుమల్ల సత్యనారాయణ, కొల్ల కృష్ణారెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు.

## హిందూ సమ్మేళనం విజయనికి బైక్ ర్యాలీ



**రాయికల్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** పట్టణ కేంద్రంలో మంగళవారం (నేడు) నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సోమవారం సాయంత్రం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రాయికల్ కోరుట్ల బైపాస్ రోడ్డు మీదుగా పురవీధుల గుండా భరతమాత విగ్రహం వరకు సాగి, అక్కడి నుంచి తిరిగి శివాజీ విగ్రహం వద్ద ముగిసింది.ర్యాలీలో పాల్గొన్న యువకులు ,హిందూ సంఘాల ప్రతినిధులు "జై శ్రీరామ్", "భారత్ మాతాకీ జై" నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు.మంగళవారం జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జగిత్యాల రూరల్, ఏప్రిల్27(ప్రజాజ్యోతి):** రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఐకేపీ (IKP) సెంటర్ల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి అన్నారు. ఐకేపీ కేంద్రాల నిర్వహణ వల్ల మహిళా సంఘాలకు ఉపాధి లభిస్తుందని, గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇది ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి జాప్యం జరగకుండా, గన్ని బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి, ధాన్యాన్ని ఆరబోసి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.మాధురి,కార్యదర్శి ఉమెరా, బక్కశెట్టి నర్సక్క, నాయకులు నిరటి గంగారెడ్డి, కారొబార్ కిరణ్ రెడ్డి ,విఓ హారిక ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మరణించిన వారి కుటుంబాలకు పరామర్శ



**ఇల్లంతకుంట ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డుపల్లి గ్రామంలో తడకపెల్లి.దేవవ్వ ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 kg బియ్యం అందించి, తళ్ళల్లపెల్లి గ్రామం లో గన్నారేవరం.లింగవ్వ ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యలను ఓదార్చి 50 kg ల బియ్యం బస్తాలు బీటీ ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన బెంద్రం. తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ . పేదలకు ఏ ఆపదొచ్చిన కష్టమొచ్చిన మీకు ఎల్లప్పుడు అండగా నేను వుంటూ సహాయాలు చేస్తూనేఉంటనన్నారు ఈ సహాయ సేవాలలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు ఎల్లెష్, ., .ప్రణయ్, .శ్రీనివాస్, . మల్లవ్వా,.బాలయ్య,.తిరుపతి, .రాములు,.పోచయ్య శ్రీనివాస్, , ఐలయ్య మనోజ్ పాలుగోన్నారు





## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**జగిత్యాలప్రతినిధి,ఏప్రిల్27 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌పార్టీ జెండాను ఎగురవేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ:
"ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని, ప్రజలందరినీ ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన అజేయ నాయకుడు కేసీఆర్ గారు. వెంకటేశ్వర్ రావుదేవేందర్, శివ,బాబు, రాము, హరీష్,శేఖర్, రాజేందర్, హరి చరణ్ రావు, సాగర్ రావు, సత్యం రావు, శీలం ప్రియాంక పాల్గొన్నారు.

**తాటిపల్లిలో...**

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ (BRS) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం గ్రామ పార్టీ శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరాయని, అది కేవలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వల్లే సాధ్యమైందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నాడెం శంకర్, నాయకులు బక్కశెట్టి ఆంజనేయులు,మ్యాకల నరేష్, ముత్యాల మల్లేష్, అభి, ఆకుల గంగారెడ్డి, ఎంబారి మల్లేశం, మారుతి, ఇతర బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మోరపెల్లిలో...**



మండలంలోని మోరపెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించి, 'జెండా పండుగ'ను జరుపుకున్నారు.అభివృద్ధి అనేది ఒక్క బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షులు పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గంగరాజాం, వార్డు సభ్యులు తిరుపతిరెడ్డి, శరత్, విజయ్, లక్ష్మణ్, లింగన్న, చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ దమ్మ లింగరెడ్డి, సంకోజి ప్రకాష్, మాజీ ఎంపీటీసీ దొంగ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నాయకులు రామ్మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, దయాకర్ రావు, భీమ్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ నాయకులు శేఖర్, నరేష్, గంగాధర్, బన్నీ, లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులపై ఆరోపణలు

**కొడిమ్యాల,ఏప్రిల్ 27,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి గ్రామంలో నిధుల వినియోగంపై వివాదం చెలరేగింది. గ్రామ సెక్రటరీ, కారొబార్ తమకు అనుకూలంగా తీర్మానాలు రాసి, సభ్యుల సంతకాల తర్వాత అదనపు అంశాలు చేర్చి బిల్లులు మంజూరు చేసి చెక్కులు డ్రా చేస్తున్నారని పాలకవర్గ సభ్యులు ఆరోపించారు.ఈ వ్యవహారంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు , గత మూడు నెలల లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

# వేగంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 27: (ప్రజా జ్యోతి)** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం సుల్తానాబాద్ మండలం సుగ్లంపల్లి పాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు విధానాన్ని పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రాలకు వచ్చే ధాన్యం తప్పనిసరిగా ఎఫ్ఏక్యూ (ఫెయిర్ అవరేజ్ క్వాలిటీ) ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. తూకం, తేమ శాతం కొలతలను పారదర్శకంగా నిర్వహించి, రైతులకు వెంటనే రశీదులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియలో నిర్లక్ష్యం వహించవద్దని, ఓపీఎంఎస్‌లో వివరాలను సకాలంలో నమోదు చేయాలని సూచించారు. రైతులకు తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించి, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డి.ఎం. శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కనగర్తిలో మద్యపాన నిషేధం

**కొనరావుపేట, ఏప్రిల్.27(ప్రజాజ్యోతి)** గ్రామంలో సంపూర్ణ మద్య పాన నిషేధం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మల్యాల స్వామిదాస్, తెలిపారు. కోనరావుపేట మండలంలో నీ కనగర్తి గ్రామపంచాయతీలో సర్పంచ్ స్వామి దాస్ అధ్యక్షతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనగర్తి గ్రామంలో వచ్చే నెల 10వ తేదీ నుండి సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేస్తున్నామని ఏకగ్రీవంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామంలో బెల్టు షాపులో గాని మరి ఇతరులు గాని నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు గ్రామంలో చేపట్టినట్లయితే వారికి పదివేల రూపాయల జరిమానా విధిస్తామని అలాగే పట్టించిన వారికి ఐదు వేల రూపాయలు పారితోషకం ఇవ్వబడుతుందన్నారు. దీనికి పూర్తి మద్దతు గ్రామ ప్రజల నుండి అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ విశేఖర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం అమ్మకాలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**గంభీరావుపేట, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని కొనసాగుతున్న తాజులాల్ వైన్స్ లో విక్రయిస్తున్న కల్తీ మద్యంపై జిల్లా మాల మహానాడు అధికార ప్రతినిధి మల్యాల రాజ్వీర్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. బ్రాండెడ్ మద్యానికి బదులు కల్తీ మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు , మరియు మండలంలోనీ గ్రామాలలోవిచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉన్నాయని గల్లి కి రెండు బెల్ట్ షాపులు ఉన్నాయని ఫిర్యాదులో ఆరోపించారు. జిల్లా ఎక్సైజ్ అధికారులు తక్షణం స్పందించి కల్తీ మద్యం విక్రయిస్తున్న దుకాణాన్ని సీజ్ చేయాలని కలెక్టర్ కు చేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**కోనరావుపేట, ఏప్రిల్.27(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం, పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కుటుంబానికి తాత్కాలిక ఉపశమనం కలిగించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు..శ్రీకాంత్, ఉపాధ్యక్షులు .నరేష్, జిన్న.అనిల్ కుమార్, .దేవరాజు.బాబు,.ఆనందం, బాలయ్య గ్రామస్థులు పాల్గొన్నారు..



## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా చెల్పూరి రాము ఎన్నిక

**ఇల్లందకుంట ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 23 నుంచి 25 వరకు కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలలో రాబోయే మూడు సంవత్సరాల కాలానికి నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి రాము రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడం విశేషం.సోమవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.



రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యలపై నిరంతర కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన నాయకత్వానికి తగ్గట్టుగా యువ రైతు నాయకుడిగా రైతాంగ సమస్యలను అధ్యయనం చేసి పరిష్కార దిశగా ఉద్యమాలు కొనసాగిస్తానని రాము స్పష్టం చేశారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ ఇవ్వాలి

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి;** పెద్దపల్లి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్‌లు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ లు అందించాలని, మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఎస్ ఎస్ సి అర్హతతో లేదా సీనియార్టీతో అక్రిడేషన్ అందించాలని అన్నారు. చిన్న పత్రికలకు పబ్లికేషన్స్ సెంటర్లలో మాత్రమే కాకుండా ఎంప్యానల్ ఉన్న చిన్నపత్రికలకు



జిల్లా స్థాయిలో జీవో ప్రకారం రెండు కార్డులు అందించాలన్నారు. మండలాల్లో ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ ఫణి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు మారం తిరుపతి రెడ్డి, బోయిని వినోద్, సహాయ కార్యదర్శి షాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు పిట్టల పరమేష్, జి సాగర్, నూక రామదాసు, గోపికృష్ణ, సుమన్, సంతోష్, రవి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐ కె పి ఆధ్వర్యంలో 16 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో

ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 16 కొనుగోలు కేంద్రాలలో ఈరోజు కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని ఏ పి ఎమ్ చెన్నబోయిన కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఆరు కొనుగోలు కేంద్రాలలో రేపటి వరకు కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ సంవత్సరం కొత్త విధానం అమలు చేయడం జరుగుతుందని, రైతు నుండి కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని, సంబంధిత రైతుల దాన్యం లోడ్ చేసిన వెంటనే ఆన్లైన్లో ట్రక్ షీట్ ముందే జెనరెట్ చేసి ఆటోమెటిక్ గా వచ్చిన మిల్లుకే పంపవలసి ఉన్నదని ఇట్టి విషయం రైతులు అందరు అర్థం చేసుకుని నిర్వాహకులకు సహకరించాలని కోరారు. రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ లు ముందే అప్పగించాలని కోరారు. దాన్యానికి సరిపడా భూమి ఆన్లైన్లో ఉందో లేదో సరిచూసుకోవాలని తెలిపారు.



## బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. కరువు, సాగునీటి , నిరుద్యోగ సమస్యలతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం 14 ఏళ్లు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. పార్లమెంటు సాక్షిగా, ఆమరణ నిరాహార దీక్షలతో అన్ని పార్టీల మద్దతు కూడగట్టి తెలంగాణ కలను సాకారం చేశారని తెలిపారు.పదేళ్ల పాలనలో సాగునీరు, వ్యవసాయం, విద్య, ఉపాధి రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు.వేణు, మాజీ రవీందర్‌రెడ్డి, తిరుపతి, సర్పంచులు,తిరుపతి, రఘు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా హిందూ సమ్మేళనం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ ఉపమండల లోని అనంతగిరి గ్రామంలో దుబ్బ రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు పందుగ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి బోయినపల్లి ఆశ్రమం శ్రీ శ్రీ శ్రీ ముక్తానంద స్వామీజీ, ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) ప్రధానవక్త కరినగర్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ పాల్గొన్నారు.హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు.హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని,హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా ఆర్ఎస్ ఎస్ కరినగర్ విభాగ్ కార్యవాహ పాక సత్య నారాయణ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ఎస్ఎస్. సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి.సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా,కోలాహలంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు, ఇల్లంతకుంట ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,ప్రధాన కార్యదర్శి కరికే నవీన్ కుమార్,కోశాధికారి కంకటి శ్రీకాంత్,అనంతగిరి గ్రామ సర్పంచ్ అరకాల నవీన్ కుమార్, సర్పంచ్ గౌడుగు విఠల్, తెలుగు వాణి పల్లె గ్రామ సర్పంచ్ వంచ చంద్రారెడ్డి, నిర్వహణ సమితి సభ్యులు పరకాల అజయ్, కోల సంతోష్ గౌడ్, పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ లో బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ

**చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానికుడు, 1969 నాటి తెలంగాణ ఉద్యమ నాయకుడు కొత్తపెల్లి నారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ మెడలు వంచి చావు దాకా పోయి తెలంగాణను తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు.

# అక్రమంగా పట్టా చేసిన భూమిని గ్రామ అవసరాలకు వినియోగించాలి: కలెక్టర్‌కు వినతి

**సుల్తానాబాద్, ఏప్రిల్ 27: (ప్రజా జ్యోతి)** మండలంలోని కనుకుల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారనే ఆరోపణలపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు.వివరాల ప్రకారం, కనుకుల గ్రామంలోని సర్వే నెంబర్ 221లో సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో 11 ఎకరాలు 31 గుంటల భూమిని ప్రముఖ కాంట్రాక్టర్, భూస్వామి జిన్నా శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, ఆ భూమిని నాలా కన్వర్షన్ చేయించి ప్రభుత్వాన్ని మోసం చేశారని తెలిపారు.ఈ భూమిని మూడు గ్రామాల ప్రజల అవసరాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పేదలకు ఒక గుంట భూమి పట్టా చేయడంలోనే అనేక ఇబ్బందులు కల్పిస్తున్న అధికారులు, పెద్దల విషయంలో మాత్రం నిబంధనలు పక్కన పెట్టి ఎలా పట్టాలు ఇస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.అక్రమ పట్టా ప్రక్రియకు సహకరించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్‌కు తమ గోడును వినిపించిన వారు, పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమ పట్టా, నాలా కన్వర్షన్‌ను వెంటనే రద్దు చేసి మూడు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కనుకుల గ్రామ సర్పంచ్ కర్రే కవిత కుమార్, రామునిపల్లి సర్పంచ్ సుబ్బని అనసూయ రాయమల్లు, ఉపసర్పంచ్ ముద్దసాని సంతోష్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకుడు ఆవునూరి సతీష్, మాజీ ఎంపీటీసీ మైలారం నారాయణతో పాటు వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా డీపీఈఓ మహిపాల్ రెడ్డి మరియు సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ ఆదేశాల మేరకు గర్రెపల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 7 లీటర్ల నాటు సారా, 10 కిలోల బెల్లం, 15 కిలోల పటికను స్వాధీనం చేసుకుని, సుమారు 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి తెలిపారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.అధికారులు మాట్లాడుతూ, గర్రెపల్లి గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారీ, విక్రయం లేదా రవాణా చేసిన పక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ శ్రీకాంత్, నాగేందర్, సుమన్, సురేష్, నాగరాజు, నవీన్, అనిల్, సరోజన, దివ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ అవిర్భావ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్.సోమవారం భారత రాష్ట్రసమితి పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగాపార్టీ పిలుపుమేరకు సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోనిచింత కుంటలోని పార్టీ జిల్లా కేంద్రంలో బారాస నాయకులతో కలసి గులాబీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఒక పార్టీ ఉండాలని తలంచి టిఆర్ఎస్ పార్టీ నీ స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సాధించిన రాష్ట్రానికి తొలి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని పదేళ్ల పాటు అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో ఉంచిన కెసిఆర్ ను మళ్ళీ ప్రజలు ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటారని వారు పేర్కొన్నారు.హరిశంకర్ తో పాటు, కార్పొరేటర్లు , గుగ్గిళ్ళ జయశ్రీ, నలువాల పుష్పలతరవీందర్, అలీ, గడ్డి ప్రదీప్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పార్టీ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగరమైనార్టీ విభాగం అధ్యక్షుడు మీర్ సౌకత్ అలీ, బిఆర్ఎస్వి నగర ఆధ్యక్షులు బొంకూరి మోహన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జులు బారాస నాయకులు, పార్టీ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

**శంకరపట్నం మండలంలో ఘనంగా వేడుకలు,**

కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 27న శంకరపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. 2001లో కేసీఆర్ స్థాపించిన పార్టీ ఆవిర్భావ దినాన్ని మండల వ్యాప్తంగా జెండా పండుగగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ గులాబీ జెండా ఎగురవేశారు. తాడికల్, మొలంగూర్, కేశవపట్నం కొత్త గట్టు చింతలపల్లి ధర్మారం గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచ్ జెండాఆవిష్కరించారుమండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గంట మైపాల్ మాట్లాడుతూ, 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ గారు ఒంటరి పోరాటంతో టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయి' అని చెప్పిన మాటను నిజం చేశారు. శంకరపట్నం మండలంలో మిషన్ కాకతీయ చెరువుల,బాగుపడ్డాయి. రైతుబంధు, 24గంటల కరెంటు బిఆర్ఎస్ పాలనలోనే వచ్చాయి అని అన్నారు.కార్యకర్తల నినాదాలు జై తెలంగాణ జై కేసీఆర్ గులాబీ జెండా మన అండ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**వీణవంక, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**
వీణవంక మండలంలోని అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు తెలంగాణ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసింది. చికిత్స కోసం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చెక్కులు మంజూరయ్యాయి.మండలంలోని 16 గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11 లక్షల 77 వేల విలువైన చెక్కులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు వైద్య సహాయం అందించడం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, పుదరి అనిల్, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, సతీష్, మాజీ సర్పంచ్‌లు కర్ర తిరుపతి రెడ్డి, పార్లపల్లి రమేష్, పంజాల సతీష్, పానుగంటి మధుకర్, సదాశివారెడ్డి,సర్పంచ్ శ్రీమతికుమార్, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గంగాధర ఏప్రిల్ 27:(ప్రజా జ్యోతి)**
గంగాధర మండలం కొండయ్యపల్లి గ్రామంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మల్యాల తిరుపతి (వినయ్ సాగర్) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మల్యాల తిరుపతి మాట్లాడుతూ...రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వడ్ల కొనుగోలు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర పాక్స్ కా



ర్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ వేల్పుల లచ్చవ్వ, రేండ్ల రాజిరెడ్డి, రేండ్ల వెంకటయ్య, గర్వందుల తిరుపతి, బండపెల్లి మల్లయ్య, రేండ్ల నర్సయ్య, వేముల చంద్రయ్య, వార్డు సభ్యులు ఎల్లమ్మ, శ్రీనివాస్, చంద్రకళ మరియు రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం లో బీరప్ప జాతర మహోత్సవం

**కొనరావుపేట, ఏప్రిల్.27( ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బీరప్ప స్వామి వారి కళ్యాణం రేణుక ఎల్లమ్మ సిద్ధోగా మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని స్వామివారిని కోరారు.అతని వెంట కొనరావుపేట మార్కెట్ కమిటీ



చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షులు ఫిరోజ్, నరసయ్య,డైరెక్టర్లు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎర్లీ బర్డ్ స్కీమ్ సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి )**
నగర ప్రజలు " ఎర్లీ బర్డ్ స్కీమ్ "ను సద్వినియోగం చేస్కోని ఆస్తి పన్ను చెల్లింపులో 5% రాయితీ పొందాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మేయర్ మాట్లాడుతూ 20262027 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం " ఎర్లీ బర్డ్ " పథకంను ప్రజలకు అందు బాటులోకి తెచ్చిందని, ఈ పథకం ఈ నెల 30తో ముగుస్తుందని తెలిపారు. చివరి 3 రోజుల గడువు మాత్రమే ఉన్నందున నగర ప్రజలు తమ ఆస్తి పన్నును చెల్లించి.5% శాతం రాయితీని పొందాలని కోరారు. ఆస్తి పన్నును నగరపాలక సంస్థ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో గానీ, వారి డివిజన్ కు సంబంధించిన వార్డు ఆఫీసర్ కు గానీ, ఆన్ లైన్ ద్వారా గానీ చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీని పొంది నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు



## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి అనంతరం స్వీట్లు పంపిణీ చేసి జై తెలంగాణ జై కెసిఆర్ అంటూ నినాదాలతో మర్మోగినా పార్టీ కార్యాలయం.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆడిచర్ల సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి మాశెట్టి శివ, అక్బర్ ,తిరుపతి, గంగరాజం, గాజా సాగర్, రాజేందర్ , అఖిల్, శేరిఫ్ ,అశోక్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 27 (ప్రజా-జ్యోతి )**
కుటుంబ పెద్ద మరణంతో అంత్యక్రియలకు ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా నిలువ నీడలేని పేద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్లోని గాంధీనగర్ ప్రాంతంలో నివాసముంటున్న గాండ్ల శ్రీనివాస్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఇంటి యజమాని తమ ఇంటికి శవాన్ని తీసుకురావద్దని ఆంక్షలు విధించడంతో దిక్కుతోచని ఆ కుటుంబం అనేక ఇబ్బందులు ఎదుర్కొని, స్మశాన వాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆరు రోజులుగా స్మశాన వాటిక లోని ఒక చిన్న గదిలో కుటుంబం మొత్తం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం బ్రతుకుతెరువు కోసం సిద్దిపేట నుండి పద్మావతి తమ ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుళ్లను వెంటబెట్టుకొని వచ్చి కరీంనగర్లో అద్దెకు నివాసం ఉంటున్నారు. బీడీలు చుడుతూ తమ కుటుంబాన్ని సాకింది. పెద్ద కుమారుడు గాండ్ల శ్రీకాంత్ అకాల మరణం చెందడంతో మృతుడి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు రోడ్డున పడ్డారని, చిన్నపిల్లల భవిష్యత్తు ఏమిటని ఆందోళన చెందుతున్నారు.
సోమవారం స్మశాన వాటికలో నివాసం కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు తమ పిల్లలను సాకడం కోసం అనేక ఇబ్బందులు పడ్డ ఆ తల్లి కళ్లెదుటే కుమారుడు మరణించడం బాధాకరమన్నారు. సామాజిక వివక్ష మూఢత్వంతో అప్పటివరకు కలసి ఉన్న వ్యక్తి చనిపోతే ఇంటికి రానివ్వకుండా అడ్డుకోవడం చూస్తుంటే మానవ విలువలు మగ్గి పోతున్న స్థితి కళ్ళ ముందు కనిపిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. తక్షణమే రాజీవ్ గృహకల్ప సముదాయంలో నివాసం కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సుమారు 50 వేల మంది అద్దె కుంటున్నారని, అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలన్నారు. సామాజిక వివక్ష, మూఢత్వం లేకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులను కోరారు. వీరి వెంట వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్, సుంకరి సంపత్, డి నరేష్ పటేల్, నాయకులు గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్, శివ, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విజయ రమణారావు**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 27: (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోని నారాయణ రావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి, దుబ్బపల్లి, అయితరాజ్ పల్లి, గర్రెపల్లి, బొంతకుంటపల్లి గ్రామాల్లో సోమవారం సాయంత్రం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులెవరూ నష్టపోకుండా ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోనే రూ.16 కోట్లకు పైగా బోనస్ రైతులకు అందిందని, గత వర్షాకా లంలో రూ.8.71 కోట్లు అందించామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తూ సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కటింగ్ పేరుతో రైతుల ధాన్యం దోపిడీ జరిగిందని, 10 నుంచి 15 కిలోల వరకు కోతలు పెట్టిన ఘటనలు ఉన్నాయని విమర్శించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకుండా గింజ కటింగ్ లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరుగుతోందని స్పష్టం చేశారు.రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి తేమ శాతం (మాయిశ్చర్) 15% లోపులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వడగళ్ల వానలు వంటి పరిస్థితుల్లో కూడా గన్నీ సంచులు, కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ధాన్యం రేట్ల వివరాలు స్పష్టంగా చూపించే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, సీఈవో నవయుద్దీన్ స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జానీ, పడాల అజయ్ గౌడ్, పన్నాల రాములు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి యూత్ కాంగ్రెస్ నాయకుల ఘన సత్కారం



**వేములవాడ,ఏప్రిల్,27:**ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణం లో సోమ వారం రోజున ఐ జె యు కార్యవ ర్గం కు యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు న్యాత నవీన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి యూత్ కాంగ్రెస్ పిలుపుటీ యూ డబ్ల్యూ జే (ఐజేయు) అనుబంధ వేముల వాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన రాపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన ఉల్లెందుల మల్లేశం, కోశాధికారి గడీల ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి మదాం బాబులను యూత్ కాంగ్రెస్ బృందం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపాధ్యక్షుడు కంకణాల సాయి శరత్ బాబు, కార్యవర్గ సభ్యులు కొక్కుల శ్రీనివాస్, ఎనగందుల నగేష్, ఖాజా నయీముద్దీన్, గొంగళ్ళ రవికుమార్, తూపుకారి శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, సయ్యద్ హబీబ్ పాషాలను న్యాత నవీన్ సన్మానించారు.వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, అర్బన్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, రజనీకాంత్, మైనార్టీ జనరల్ సెక్రెటరీ షాహిద్ పాషా, శ్రీనివాస్, సందేల శేషీ కుమార్, మ్యాదరి సన్నీ, ఈశ్వర్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల బంద్



**ఇల్లందకుంట, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో ఎరువుల దుకాణాలు మూసివేసి డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. రైతులకు సరఫరా విధానంలో మార్పులు చేయాలని ప్రధాన డిమాండ్లతో ఈ బంద్ చేపట్టారు.ఎరువుల కంపెనీలు FOI విధానంలోనే డీలర్లకు సరఫరా చేయాలని, ముఖ్యంగా యూరియాకు లింక్ ప్రొడక్ట్‌స్‌ను బలవంతంగా కలిపి ఇవ్వడం తక్షణమే నిలిపివేయాలని అసోసియేషన్ నాయకులు కోరారు.
కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సమస్యపై తగిన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ బంద్‌కు సహకరించిన రైతులకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. గోపాల్ రావు, ఉపాధ్యక్షుడు జే. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎం. రామకృష్ణ, కోశాధికారి జి. భాస్కర్ మరియు పలువురు డీలర్లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు కొంకటి తిరుపతి జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేల్పుగొండ చిన్న కొమురయ్య, కాసర్ల శీను, నీలి రాజేశం, నడిగోట్టు రాయలింగు, గాండ్ల రాజయ్య, వెలుగొండ అనిల్, నీలి బుచ్చయ్య, గాండ్ల నరసింగం, గురజాల సతీష్, వెలుగొండ నరసయ్య, సోగాల శీను, నీలి ప్రశాంత్, వేల్పుగొండ రాజేశం, గడ్డి బుచ్చయ్య, కంపెల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు..

## వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్***



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -27 ప్రజా జ్యోతి;**ఏప్రిల్ 30న గురువారం రోజున ఉదయం 11 గంటలకు జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి, నంది మేడారం సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రీషియన్ జిల్లా ఆస్పత్రి పెద్దపల్లి నందు, సామాజిక ఆసుపత్రి నంది మేడారం) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏప్రిల్ 30న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోనరావుపేట,ఏప్రిల్.27(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ ఉందని ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ఎప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు శివతేజరావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జిల్లా నాయకులు మాంధాల శ్రీనివాస్, నాయకులు రాస రత్నాకర్, కాసర్ల రాజు ,ముడారి శ్రీనివాస్ ,గొట్టే లక్ష్మణ్, ముషకం రాజేశంగౌడ్ , నాగరాజు, యాస రాజాం, యాస శ్రీనివాస్, పాత్కాల రత్నం ,నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# స్వీయ గణనలో ప్రజలు అధికంగా పాల్గొనాలి



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి;**స్వీయ గణనలో ప్రజలు అధికంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు.

సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి సెన్సస్2027, యాసంగి ధాన్యం కొనుగోలు, విద్యా రంగ సంస్కరణలపై సమగ్రంగా వివరించారు.

ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* 1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సస్ నిర్వహించబడుతోందని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికి ఇప్పుడు 16వ జన గణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సస్ చట్టబద్ధంగా నిర్వహించబడే ప్రక్రియ అని, ఇందులో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరూ సమాచారం దాచకూడదని స్పష్టం చేశారు. రెండో దశగా 2027 ఫిబ్రవరిమార్చి నెలల్లో జనాభా గణన నిర్వహిస్తామని తెలిపారు. జనగణన మొత్తం డిజిటల్ విధానంలో నిర్వహించ బడుతుందని స్పష్టం చేశారు.

జిల్లాలో మొత్తం 1548 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించగా, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, సుమారు 800 మంది జనాభా ఉంటుందని తెలిపారు.

ఏప్రిల్ 26నుండి మే 10వరకు స్వీయ గణన (Self Enumeration)కు అవకాశం కల్పించామని తెలిపారు. se.census.gov.in వెబ్‌సైట్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేస్తే సరిపోతుందని చెప్పారు.*

నమోదు అనంతరం రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు 11 అంకెల ప్రత్యేక నంబర్ వస్తుందని, ఆ నంబర్‌ను ఎన్యుమరేటర్‌కు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సరిచేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. 11 అంకెల నంబర్ ఇవ్వే సమయంలోనే తప్పులు సరిచేయాలని సూచించారు.

మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్‌కు QR కోడ్ ఉన్న ఐడీ కార్డు ఉంటుందని చెప్పారు. స్వీయ గణన ప్రక్రియను ప్రజలకు స్పష్టంగా వివరించామని తెలిపారు. డిజిటల్ విధానం వల్ల వేగంగా, ఖచ్చితంగా గణన పూర్తవుతుందని, డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని చెప్పారు. *ప్రజలు స్వచ్ఛందంగా స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.*

యాసంగి 202526 సీజన్‌కు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 345 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయడంతో ఇకపై మాన్యువల్ ట్రక్ షీట్ ఉండదని స్పష్టం చేశారు.

రాబోయే రెండు రోజుల్లో కొనుగోలు వేగం పెరుగుతుందని, రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. గతంలో ఒక రోజులో 19 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. వేసవి తీవ్రత కారణంగా హమాలీల లోడింగ్ సమస్యలు ఉన్నప్పటికీ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.ధాన్యాన్ని 112 రైస్ మిల్లులకు కేటాయించినట్లు తెలిపారు. సీఎంఆర్ బియ్యం డెలివరీలో 2024 25 ఖరీఫ్ 100 శాతం, రబీ 93 శాతం, 202526 ఖరీఫ్ 36 శాతం పూర్తయ్యిందని తెలిపారు. సీఎంఆర్ డెలివరీలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు.

పెద్దపల్లి జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్ సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.విద్య, ఆరోగ్య రంగాలకు జిల్లా పరిపాలన అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు విద్యా నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు.

జిల్లాలోని 340 ప్రాథమిక పాఠశాలలకు రిసోర్స్ పర్సన్లు పంపి బోధనలో మెరుగుదల కోసం సూచనలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఓరల్ రీడింగ్, రీడింగ్ కంప్రహెన్షన్, గణిత సామర్థ్యాలు వంటి పారామీటర్లలో గణనీయమైన పురోగతి సాధించామని చెప్పారు.ఈ పురోగతిని గుర్తించి SCERT పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో టాప్ పెర్ఫార్మర్‌గా గుర్తించి కేస్ స్టడీకి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో సీనియర్ ఉపాధ్యాయులతో ప్యానెల్ ఏర్పాటు చేసి ప్రతి తరగతిని పరిశీలించి ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా సూచనలు ఇస్తున్నామని చెప్పారు. ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు అందే విద్యా నాణ్యతపై నిరంతరం దృష్టికొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పిల్లలు చదువు, ఆటల్లో రాణించాలి

***జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్***



**తంగళ్ళపల్లి, ఏప్రిల్ -27(ప్రజా జ్యోతి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో ప్రారంభం. పిల్లలు చదువు ఆటల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. *ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక* 99 కార్యాచరణలో భాగంగా *బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు* తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళా,శిశు,దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ,పోలీస్ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఆటల పరికరాలు, వాలీ బాల్‌లు పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థుల నృత్యం ఆలోచింపజేసింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు,ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు,సేవలు అందించామని తెలిపారు. ఎక్కువ శాతం హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. తమ ఇంట్లో ద్విచక్ర వాహనం ఉన్న వారు మూడేండ్ల వయసు,అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు,ఆట పరికరాలు పంపిణీ చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు,బరువు కొలుస్తారని,ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం,పోషకాహారం అందిస్తారని తెలిపారు.ఆర్ బీ ఎస్ కే వాహనాలు ద్వారా పిల్లలను హాస్పిటల్ తీసుకువెళ్తారని వివరించారు. పిల్లలను దత్తత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేసుకోవాలని,పూర్తి వివరాలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని,దీంతో తాము అనుకున్న లక్ష్యం సులువుగా చేరుకుంటారని పేర్కొన్నారు. డ్రగ్స్ కు బానిస అయితే శారీరకంగా,మానసికంగా,ఆర్థికంగా నష్టపోతారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి రజిత,తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,సర్పంచ్ గాధగోని సాగర్,సీడీపీఓ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి,మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ జెకె టోని చేతుల మీదుగా నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జెకె టోనీ,గ్రామ సర్పంచ్ రజిత,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేల రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరుశురాం,అసరి బాలరాజు,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):**రైతుకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఎలగందుల,ఆసిఫ్ నగర్ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రైతులతో మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యానికి తప్ప,తాలు పేరు మీద అనేక ఇబ్బందులకు గురిచేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని అన్నారు. టార్పాలిన్లు కాని,కాంటలు కాని ధాన్యం ట్రాన్స్ పోర్ట్ సమస్య ఎది ఉండకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమాలలో డిపిఎం సుధారాణి,ఎపిఎం బువన్ చంద్ర ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజయ్య,పంజాల స్వామి గౌడ్,ఉప సర్పంచ్ గసికంటి కుమార్, అరె మల్లేశం,గుండ మల్లేశం, కాడె ప్రశాంత్,ఆసిఫ్ నగర్ సర్పంచ్ ఆంజనేయులు,ఓరుగంటి చంద్రయ్య,దుర్గం అంజయ్య, దావ ప్రభాకర్, దుర్గం పరశురాం, సిసి లు కరుణాకర్,ప్రియదర్శిని రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి )**



ప్రసాద్ అధ్యక్షులు



జిల్లా కార్యదర్శి

భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్. ( రిజిస్టర్ నెంబర్ జి.445) యూనియన్ లో వివిధ కార్మిక సంఘాల నుండి సుమారు 25 మంది కార్మికులు సీనియర్ కార్మిక నాయకులు జి. రాందాస్ ఆధ్వర్యం లో సోమవారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎంప్లాయిస్ కమిటీ ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గొంటి సురేంద్ర ప్రసాద్ , ప్రధాన కార్యదర్శిగా లావుడియా. ఫకీర్ దాస్ లు ఎన్నికయినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే శశి కుమార్ ప్రకటించారు.వీరితోపాటు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రంలో బి ఎం ఎస్ రాష్ట సంఘటన మంత్రి జె. రామ్మోహన్ జీ, ఎన్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు రావుల రమణ రెడ్డి, బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బిఎం ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్, ప్రధాన కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ మరియు 100 కార్మికులు పాల్గొన్నారు




## భరోసా కేంద్రంపై అవగాహన సదస్సు

**చొప్పదండి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రేవెల్లి గ్రామంలో మహిళలు, బాలికల రక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న 'భరోసా' కార్యక్రమంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భరోసా టీం సభ్యులు పాల్గొని, ఆపదలో ఉన్న మహిళలకు పిల్లలకు ఈ కేంద్రం ద్వారా అందే సేవలను వివరించారు. హింసకు గురైన వారికి తక్షణ సహాయం, న్యాయ సలహాలు, కౌన్సెలింగ్ ఎలా పొందవచ్చో తెలియ జేశారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కష్టాల్లో ఉన్న మహిళలకు ఒకే చోట వైద్యం, న్యాయ సహాయం, పోలీస్ సేవలు అందించడమే భరోసా కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వేధింపులకు గురైనా లేదా ఏదైనా ఆపద కలిగినా భయం వీడి భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్, కార్యదర్శి గంగజామున, వార్డ్ సభ్యులు కొత్తూరి లావణ్య ,పల్లపు కుమార్ , ఇరుగురాల చంద్రయ్య , భరోసా కోఆర్డినేటర్ జి.సింధు, సభ్యులు ఎం. తేజ ,లీగల్ సపోర్టర్ జె .కళ్యాణి, ఎస్. సౌమ్య , ఏ ఎన్ ఎం పి.తిరుమల, ఎడవెల్లి రాజారామ్, బంధారపు మధు, అఖిల్, అజయ్ మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సీనియర్ పాత్రికేయున్ని సన్మానించిన వివేకానంద యూత్ సభ్యులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి )** గొల్లపల్లి కి చెందిన సీనియర్ పాత్రికేయులు బుగ్గ కృష్ణమూర్తి ఆంధ్రప్రభ పత్రికకు సిరిసిల్ల ఆర్ సి ఇంచార్జి గా నియమకం జరిగినందున స్థానిక గొల్లపల్లి వివేకానంద యూత్ సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో పిట్ల శ్రీశైలం పిట్ల రమేష్,, వెంకటస్వామి, రాగం దాసు, పెంజర్ల శ్రీనివాస్, పందిళ్ల సురేష్, కిషన్, రవి బిక్షపతి పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా సీతారామాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవం



**వీణవంక, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం వేద పండితులు శ్రీరాం బట్ట శివశర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా దేవతామూర్తుల ఊరేగింపు గ్రామంలో భక్తి పారవశ్యాన్ని నింపింది. అనంతరం గణపతి పూజ, స్వస్తి పుణ్య వాహనం, యాగశాల కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంటపారాధన, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవతల ఆవాహన, జలాధివాసం వంటి పూజా క్రతువులు అంగరంగ వైభవంగా జరిగాయి.విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తుల గోవింద నామస్మరణలతో ప్రాంతం మారుమోగింది.ఈ మహోత్సవం గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించడమే కాకుండా సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -27 (ప్రజాజ్యోతి)** నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓ కు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏడుకొండలు, సీపీఓ శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సంతోష్ కుమార్, సయ్యద్ లాయక్ పాషా, హింగే శ్రీనివాస్, టీవీ నారాయణ, సయ్యద్ ఆసిఫ్ అలీ సదత్, దాసరి దేవేందర్, కాంబోజు ముత్తయ్య, ఏదుల తిరుపతి, మ్యాన శ్రీనివాస్ పాల్గొన్నారు

## కునారం ఆర్ఓబీ పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-27 ప్రజా జ్యోతి;** జిల్లాలో కొనసాగుతున్న కునారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ) పనులను *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* ఆర్ఓబీ నిర్మాణంలో మొత్తం 46 స్లాబ్‌లలో 43 స్లాబ్‌లు పూర్తయ్యాయని తెలిపారు. ఒక వైపు విద్యుత్ పోల్స్ షిఫ్టింగ్ పనులు పూర్తయ్యాయని, పనులపై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణంతో పాటు బ్రిడ్జ్‌కు సంబంధించిన మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మరో వైపు భవనాల కూల్చివేత పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ల్యాండ్ అక్విజిషన్ (LA) ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, ఇక పనుల పూర్తి పై దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో ఆర్ అండ్ బి , సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## చేనేత విగ్రహం రోడ్డు మధ్యలో ఏర్పాటుకు వినతిపత్రం



**చొప్పదండి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పద్మశాలి పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు తిరుపతి, సత్యం అధ్వర్యంలో చేనేత విగ్రహాన్ని రోడ్డు మధ్యలోకి మార్చాలని మున్సిపల్ పాలకవర్గానికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో డివైడర్ రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా విగ్రహాన్ని రోడ్డు మధ్యలోకి మార్చుటకు మున్సిపాలిటి చైర్మన్ వడ్లూరి సరితశ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమండ్ల మానసగంగయ్య, అన్ని వార్డుల కౌన్సిలర్ లను కలిశారు. మున్సిపల్ పాలకవర్గం సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు. పాలకవర్గం సమావేశంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు.విగ్రహ ఏర్పాటు పై సంతృప్తికరంగ చొరవ తీసుకుంటున్న పాలకవర్గం సభ్యులకు పద్మశాలి సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సన్మానించిన నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా నియామకమైె రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముష్కం దత్తాత్రేయ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల కేంద్ర వాస్తవ్యులు వంగ గిరిధర్ రెడ్డిని రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారిని సన్మానించారు .ఈ కార్యక్రమంలో షేక్ షహరాబేగం, గౌస్ బాయ్స్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసయ్య బాల్ రెడ్డి సభ్యులకు శ్రదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ఏప్రిల్27 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు గులాబీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రామడుగు రవీందర్ రావు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో వార్డు అధ్యక్షుడు మద్ది రవి, మాజీ కౌన్సిలర్ మద్ది సంపత్, విక్కీ లక్ష్మణ్, గజ్జి గోపి, ఎండి సజిత్, ఎండి పజిల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**:వీణవంక మండల కేంద్రంలో..**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం లక్ష్యంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరపు సరోజనరాజేంద్రప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ లతాశ్రీనివాస్, వార్డు సభ్యులు భోగం అనిల్, నీల శ్రీకాంత్, సమీళ్ల ప్రశాంత్, వోరెం అనూషఅవినాష్, దాసారపు కొమురయ్య, గెల్లు కుమార్, వోరెం మధు, రెడ్డి రాజుల రవి, మల్లెత్తుల సదానందం, నీల పున్నం చందర్, ఎండీ యాసీన్, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం అధ్యక్షులుగా సంజీవ్



**వెల్గటూర్ ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి న్యూస్):** రాజారాంపల్లి గ్రామంలో రైతులందరూ సమావేశమై శ్రీ మల్లికార్జున రైతు సంఘం ఏర్పాటు కోసం సమావేశ నిర్వహించారు.కమిటీలో అధ్యక్షులుగా మ్యాకల సంజీవ్,ఉపాధ్యక్షులుగా జల్లెల్ల రామయ్య,గన్నేరువరం సతీష్,ప్రధాన కార్యదర్శిగా ఈరు లింగయ్య,సహాయ కార్యదర్శిగా దుర్గం శ్రీనివాస్ అలియాస్ అర్జయ్య మరియు గోపనవేని జలపతి, కోశాధికారిగా గాజుల రామస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గోలే సునీల్, మంతెన రామయ్య ముఖ్య సలహాదారులుగా ఏలేటి భాస్కర్ రెడ్డి గోపినవేని గంగాచలం దుర్గం లింగయ్యలను నియమించారు. రైతులు పాల్గొన్నారు.అధ్యక్షులు,ఉపాధ్యక్షులు రైతులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న అనగా యూరియా వ్యవసాయ పనిముట్లు కానీ నూతన వంగడాలు కానీ శాస్త్రవేత్తలతో అధికారులతో చర్చించి రైతులకు మేలు జరిగేలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.